# సంగమయుగం - తనువు, మనస్సు, ధనం మరియు సమయాన్నిసఫలం చేసుకునే యుగం ...... 18-2-85

విశ్వ కళ్యాణకారి బాప్‌దాదా సఫలతామూర్తి పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు విశ్వ కళ్యాణకారి బాబా తన సహయోగి పిల్లలను చూస్తున్నారు. ప్రతి బిడ్డ మనస్సులో బాబాని ప్రత్యక్షం చేయాలనే సంలగ్నత ఉంది. అందరికి ఒకే శ్రేష్ఠ సంకల్పం ఉంది మరియు అందరు ఇదే కార్యంలో ఉత్సాహ, ఉల్లాసాలతో నిమగ్నమై ఉన్నారు. ఒకే బాబాతో సంలగ్నత ఉన్న కారణంగా సేవతో కూడా సంలగ్నత ఉంది. రాత్రి, పగలు సాకార కర్మలో మరియు కలలో కూడా బాబా మరియు సేవయే కనిపిస్తుంది. బాబాకి సేవతో ప్రేమ ఉంది అందువలనే స్నేహి, సహయోగి పిల్లలకు కూడా సేవ అంటే ప్రేమ ఉంది. ఇదే స్నేహం యొక్క ఋజువు. ఇటువంటి సహయోగి పిల్లలను చూసి బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు. తమ తనువు, మనస్సు, ధనం, సమయాన్ని ఎంతో ప్రేమతో సఫలం చేసుకుంటున్నారు అని. పాపఖాతాకి బదులు పుణ్యఖాతాలో జమ చేసుకుని వర్తమానం మరియు భవిష్యత్తుని కూడా శ్రేష్ఠంగా చేసుకుంటున్నారు. సంగమయుగం అంటే ఒకటికి కోటానుకోట్ల రెట్లు జమ చేసుకునే యుగం. శరీరాన్ని బాబా సేవలో ఉపయోగించండి మరియు 21 జన్మలకు సంపూర్ణ నిరోగి శరీరాన్ని పొందండి. బలహీన శరీరం అయినా, అనారోగ్యంగా ఉన్నా కానీ వాచా, కర్మణా సేవ చేయలేకపోయినా మనసాసేవ అంతిమ ఘడియ వరకు చేయవచ్చు. మీ అతీంద్రియ సుఖాన్ని, శాంతిశక్తిని ముఖం ద్వారా నయనాల ద్వారా చూపించవచ్చు. మీ సంపర్కంలోకి వచ్చిన వారు మిమ్మల్ని చూసి వీరు అద్భుతమైన రోగి అంటారు. వైద్యులు కూడా రోగులను చూసి సంతోషపడాలి. వైద్యులు రోగులకు సంతోషాన్ని కలిగిస్తారు కానీ ఇక్కడ వారు సంతోషం ఇవ్వటానికి బదులు మీ నుండి సంతోషం అనుభవం చేసుకోవాలి. ఎంత అనారోగ్యంగా ఉన్నా దివ్యబుద్ధి శక్తిశాలిగా ఉంటే అంతిమఘడియ వరకు సేవ చేయవచ్చు. ఎందుకంటే ఈ తనువు ద్వారా చేసిన సేవకి ఫలం 21 జన్మలు తింటూ ఉంటారు. ఇలా తనువుతో మరియు మనస్సుతో స్వయం సదా మనస్సుతో శాంతి స్వరూపంగా అయ్యి, సదా ప్రతి సంకల్పంలో శక్తిశాలిగా అయ్యి, శుభభావన, శుభకామన ద్వారా దాత గా అయ్యి సుఖం, శాంతి, శక్తి కిరణాలను వాయుమండలంలో వ్యాపింపచేస్తూ ఉండండి. మీ రచన అయిన సూర్యుడు నలువైపుల ప్రకాశ కిరణాలను వ్యాపింపచేస్తుంటే మాష్టర్ రచయిత, మాష్టర్ సర్వశక్తివాన్, విధాత వరదాత, భాగ్యవాన్ ఆత్మలు ప్రాప్తి యొక్క కిరణాలను వ్యాపింపచేయలేరా? సంకల్పశక్తి అంటే మనస్సు ద్వారా ఒకే స్థానంలో ఉంటూ కూడా నలువైపుల తరంగాల ద్వారా వాయుమండలం తయారుచేస్తున్నారు. కొద్ది సమయం ఈ జన్మలో మనస్సు ద్వారా సేవ చేయటం ద్వారా 21 జన్మలు మనస్సు సదా సుఖం, శాంతి యొక్క ఆనందంలో ఉంటుంది. మరలా అర్థకల్పం భక్తి ద్వారా, చిత్రాల ద్వారా మనస్సుకి శాంతి ఇవ్వటానికి నిమిత్తం అవుతారు. మీ చిత్రం కూడా శాంతి మరియు శక్తి ఇచ్చేదిగా తయారవుతుంది. ఇలా ఒక జన్మ యొక్క మనసాసేవ ద్వారా కల్పమంతా చైతన్య స్వరూపంతో మరియు చిత్రం ద్వారా శాంతి స్వరూపంగా అవుతారు.


Created by Universal Document Converter

అలాగే ధనం ద్వారా సేవ చేసేవారు 21 జన్మలు లెక్కలేనంత ధనానికి యజమానిగా అవుతారు వెనువెంట ద్వాపరయుగం నుండి ఇప్పటి వరకు ఆ ఆత్మ ఎప్పుడు కూడా ధనం యొక్క బికారిగా అవ్వదు. 21 జన్మలు రాజ్యభాగ్యం పొందుతారు అక్కడ ధనం మట్టి సమానంగా ఉంటుంది అంటే అంత సహజంగా మరియు దాసీగా ఉంటుంది. మీ ప్రజలకు కూడా ప్రజలు అంటే ప్రజల సేవాధారులు కూడా లెక్కలేనంత ధనానికి యజమానిగా ఉంటారు. 63 జన్మలలో ఏ జన్మలో కూడా ధనం యొక్క బికారిగా అవ్వరు. ఆనందంతో పప్పు, రొట్టె తినేవారిగా ఉంటారు. ఎప్పుడు రొట్టెను అడుక్కునే వారిగా అవ్వరు. ఒక జన్మ దాత అయిన బాబా కోసం ధనం ఉపయోగిస్తే దాత కూడా ఏమి చేస్తారు? సేవలో ఉపయోగిస్తారు కదా! మీరు బాబా బండారీలో వేస్తున్నారు కదా! బాబా మరలా సేవలో ఉపయోగిస్తున్నారు. సేవార్థం లేదా దాత కోసం ధనం ఉపయోగించటం అంటే పూర్తి కల్పం బికారి స్థితి నుండి రక్షించుకోవటం. ఎంతగా ధనాన్ని ఉపయోగిస్తే అంత ద్వాపరయుగం నుండి కలియుగం వరకు కూడా విశ్రాంతిగా తింటారు. కనుక తనువు, మనస్సు, ధనం మరియు సమయాన్ని సఫలం చేసుకోవాలి.

అలాగే సమయాన్ని బాబా సేవలో ఉపయోగించేవారు సృష్టిచక్రంలో అన్నింటి కంటే శ్రేష్ట సమయం అయిన సత్యయుగంలో వస్తారు. సత్వ ప్రధానయుగంలో వస్తారు. ఆ సమయాన్ని భక్తులు ఇప్పుడు కూడా మహిమ చేస్తున్నారు. స్వర్గం యొక్క మహిమ చేస్తారు కదా! సత్వప్రధానంలో కూడా 1-1-1లో అంటే సత్యయుగం మొదటి జన్మలో, శ్రేష్ట సమయం యొక్క అధికారంతో మొదటి నెంబర్ ఆత్మతో జీవితాన్ని గడిపేవారిగా ఉంటారు. ఆ ఆత్మతో చదివుకునేవారిగా, ఆడుకునేవారిగా, తిరిగేవారిగా ఉంటారు. ఎవరైతే సంగమయుగంలో తమ సమయాన్ని సఫలం చేసుకుంటారో దానికి శ్రేష్ట ఫలంగా సంపూర్ణ,స్వర్ణిమ, శ్రేష్ట సమయం యొక్క అధికారాన్ని పొందుతారు. ఒకవేళ సమయాన్ని ఉపయోగించటంలో సోమరిగా అయితే మొదటి నెంబర్ ఆత్మ అంటే శ్రీకృష్ణుని దగ్గరగా అంటే స్వర్గంలో మొదటి సంవత్సరంలో రాకుండా వెనుక నెంబర్‌లోకి వస్తారు. ఇదే సమయాన్ని సఫలం చేసుకున్న దానికి మహత్యం. మీరు బాబాకి ఏమి ఇస్తున్నారు మరియు బాబా నుండి ఏమి తీసుకుంటున్నారు? అందువలన నాలుగు విషయాలను సదా పరిశీలించుకోండి - తనువు, మనస్సు, ధనం మరియు సమయం ఈ నాలుగు ఎంత ఉపయోగించాలో అంత ఉపయోగిస్తున్నానా? అని. ఎంత ఉపయోగించాలో అంత ఉపయోగించటం లేదు అనేలా ఉండకూడదు. శక్తిననుసరించి ఉపయోగిస్తే ప్రాప్తి కూడా శక్తిననుసరించే పొందుతారు. సంపూర్ణ ప్రాప్తి ఉండదు. బ్రాహ్మణాత్మలైన మీరు అందరికీ సందేశంలో ఏమి చెప్తున్నారు? సంపూర్ణ సుఖ,శాంతి మీ జన్మ సిద్ధాధికారం అని చెప్తున్నారు కదా! శక్తిననుసరించి అధికారం లభిస్తుంది అని చెప్పటం లేదు కదా! సంపూర్ణం అంటారు కదా! సంపూర్ణ అధికారం, అంటే సంపూర్ణ ప్రాప్తిని పొందటమే బ్రాహ్మణజీవితం. సగమే తీసుకుంటే క్షత్రియులు. చంద్రవంశీయులు సగంలోనే వస్తారు కదా! శక్తిననుసరించి అంటే సగం పొందటం తమరియు బ్రాహ్మణజీవితం అంటే ప్రతి విషయంలో సంపూర్ణంగా పొందటం. బాప్‌దాదా పిల్లల యొక్క సహయోగం ఇచ్చే చార్ట్ చూస్తున్నారు. అందరు సహయోగులే. సహయోగిగా అయిన తర్వాతే సహజయోగిగా అవుతారు. అందరు సహయోగి, సహజయోగి, శ్రేష్టాత్మలు. బాప్‌దాదా ప్రతి బిడ్డను సంపూర్ణ అధికారి ఆత్మగా తయారు చేస్తున్నారు. మరలా శక్తిననుసరించి ఎందుకు అవుతున్నారు? లేక ఎవరో తయారవుతారు అని ఆలోచిస్తున్నారా!


Created by Universal Document Converter

ఇలా తయారయ్యేవారు చాలా మంది ఉన్నారు అని ఆలోచిస్తున్నారా? మీరు కాదా? ఇప్పుడు కూడా సంపూర్ణ అధికారం పొందే సమయం. ఇప్పుడు బాగా ఆలశ్యం అనే బోర్డు పెట్టలేదు అని చెప్పాను కదా! ఆలస్యం అయ్యింది అంటే వెనుక వచ్చినవారు ముందుకు వెళ్తున్నారు. అందువలన ఇప్పుడు కూడా స్వర్ణిమ అవకాశం ఉంది. ఎప్పుడైతే బాగా అలశ్యం అనే బోర్డ్ పెడతారో అప్పుడు స్వర్ణిమ అవకాశానికి బదులు వెండి అవకాశం లభిస్తుంది కనుక ఏమి చేయాలి? స్వర్ణిమ అవకాశం తీసుకునేవారు కదా! స్వర్ణిమయుగంలోకి రాకపోతే బ్రాహ్మణులు అయ్యి ఏమి చేసినట్లు? అందువలన బాప్‌దాదా స్నేహి పిల్లలకు మరలా స్మృతి ఇప్పిస్తున్నారు- ఇప్పుడు బాబా స్నేహం కారణంగా ఒకటికి కోటిరెట్లు ఇచ్చే అవకాశం ఉంది. ఇప్పుడు ఎంత ఇస్తే అంత ఇవ్వటంలేదు. ఒకటికి కోటిరెట్లు ఇస్తున్నారు. తర్వాత ఇక ఎంత ఇస్తే అంత అనే లెక్క వచ్చేస్తుంది కానీ ఇప్పుడు భోళానాథుని నిండు బండారా తెరిచి ఉంది. ఎంత కావాలంటే అంత తీసుకోవచ్చు. తర్వాత ఇక సత్యయుగం యొక్క మొదటి నెంబర్ సీటు ఖాళీ లేదు అని చెప్పేస్తారు. అందువలన బాబా సమానంగా సంపూర్ణంగా అవ్వండి. మహత్వాన్ని తెలుసుకుని మహాన్‌గా అవ్వండి. డబుల్ విదేశీయులు స్వర్ణిమ అవకాశం తీసుకునేవారు కదా! ఎంతో సంలగ్నతతో ముందుకి వెళ్తున్నారు, స్నేహి ఆత్మలు, సహయోగులు కనుక ప్రతి విషయంలో సంపూర్ణ లక్ష్యం ద్వారా సంపూర్ణత యొక్క లక్షణాలను ధారణ చేయండి. సంలగ్నత లేకపోతే ఇక్కడికి ఎలా చేరుకుంటారు? ఎలా అయితే ఎగురుతూ ఇక్కడకు చేరుకున్నారో అలాగే ఎగిరే కళలో ఎగురుతూ ఉండండి. శరీరంతో కూడా ఎగిరే అభ్యాసిగా ఉండాలి. ఆత్మ కూడా సదా ఎగురుతూ ఉండాలి. ఇదే బాప్‌దాదా యొక్క స్నేహం.

సదా సఫలతాస్వరూపులుగా అయ్యి సంకల్పం మరియు సమయాన్ని సఫలం చేసుకునే వారికి, ప్రతి కర్మలో సేవ యొక్క ఉత్సాహ, ఉల్లాసాలు ఉంచుకునే వారికి, సదా స్వయాన్ని సంపన్నంగా చేసుకుని సంపూర్ణ అధికారం పొందేవారికి, సదా స్వర్ణిమ అవకాశాన్ని తీసుకునేవారికి, ఇలా తండ్రిని అనుసరించే సుపుత్రులకి, మొదటి నెంబర్ పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## శీతలతా శక్తి...... 21-2-85

జ్ఞాన సూర్యుడు అయిన శివబాబా తన అదృష్టవంతమైన సితారలతో మాట్లాడుతున్నారు

ఈరోజు జ్ఞాన సూర్యుడు, జ్ఞాన చంద్రుడు తన అదృష్టవంతమైన మరియు ప్రియమైన సితారలను చూస్తున్నారు. ఈ ఆత్మిక నక్షత్ర మండలాన్ని కల్పమంతటిలో ఎవరు చూడలేరు. ఆత్మిక సితారలైన మీరు మరియు జ్ఞానసూర్యుడు, జ్ఞానచంద్రుడే ఈ అతీతమైన మరియు ప్రియమైన నక్షత్ర మండలాన్ని చూడగలరు. ఈ ఆత్మిక నక్షత్ర మండలాన్ని వైజ్ఞానికులు చూడలేరు. శాంతి శక్తి ఉన్నవారే ఈ నక్షత్రమండలాన్ని చూడగలరు మరియు తెలుసుకోగలరు. ఈరోజు ఆత్మిక నక్షత్రమండలాన్ని వైజ్ఞానికులు చూడలేరు. కనుక ఈరోజు బాప్‌దాదా ఆత్మిక నక్షత్రమండలంలో విహరిస్తూ రకరకాలైన సితారలను చూసి సంతోషిస్తున్నారు. ప్రతి ఒక సితార జ్ఞాన సూర్యుని


Created by Universal Document Converter